# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## ప్రాంతీయ వార్తలు

తేదీ: 27-10-2024 సమయం : సాయంకాలం 6 గం. 10 ని.లు

## ముఖ్యాంశాలు

❖ డిజిటల్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

❖ విజయనగరం జిల్లా భోగాపురంలో ఎయిర్ సర్వీస్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహనాయుడు పేర్కొన్నారు.

❖ రాష్ట్రంలో అన్ని గ్రామాలు, ప్రాంతాలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్య మంత్రి కె.పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

❖ నిరుపేద రోగుల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

==========================

డిజిటల్ మోసాల పట్ల అవగాహన పెంచుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి తన మనసులో భావాలను దేశ ప్రజలతో పంచుకునే "మన్ కి బాత్" కార్యక్రమం 115వ సంచిక ఈ రోజు ప్రసారమైంది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి డిజిటల్, ఆన్ లైన్ మోసాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. ఆన్ లైన్ మోసాలకు సంబంధించి ఒక ఆడియో సంభాషణ వినిపించారు. ఈ మోసాల పట్ల ఆందోళన చెందకుండా, ఆలోచించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తున్నాయని తెలియజేస్తూ...

(వాయిస్ 36 సెకన్లు)

==========================

విజయనగరం జిల్లా భోగాపురంలో ఎయిర్ సర్వీస్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహనాయుడు పేర్కొన్నారు. ఈ రోజు విశాఖపట్నం విమానాశ్రయంలో విశాఖపట్నం – విజయవాడ మధ్య రాకపోకలు సాగించే ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... విశాఖ – విజయవాడ మధ్య విమాన ప్రయాణ సేవలను పెంచాలనే ప్రయాణీకుల కోరిక మేరకు రెండు మార్గాలలో రెండు విమాన సేవలను ప్రారంభించామని అన్నారు. విశాఖ – గోవా మధ్య విమాన సేవలను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృత నిశ్చయంతో ఉన్నాయని తెలియజేస్తూ...

(వాయిస్ 33 సెకన్లు)

============================

రాష్ట్రంలో అన్ని గ్రామాలు, ప్రాంతాలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్య మంత్రి కె.పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అమరావతిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో ఈ రోజు ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. 2024 -25లో 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 22 వేల 525 గోకులాలు, 30 వేల ఎకరాలకు సంబంధించి నీటి సంరక్షణ కందకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ పడకుండా, అన్ని దశల్లోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలన్నారు. పంచాయితీకి అందించిన నిధులు, ఆ నిధులతో చేస్తున్న పనుల వివరాలతో ప్రజా సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

విరామం

============================

ప్రధానమంత్రి తన మనసులో బావాలను ప్రజలతో పంచుకునే  మన్ కీ బాత్ కార్యక్రమం 115వ సంచిక ఈ రోజు ప్రసారం కాగా, తిరుపతి నగరంలోని 18 శక్తి కేంద్రాలలో ఆకాశవాణి ద్వారా ప్రజలు విన్నారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన డాక్టర్. పెనుబాల చంద్రశేఖర్ ఆకాశవాణితో మాట్లాడుతూ... దేశం కోసం పోరాడిన మహనీయులను గుర్తించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈనెల 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పండుగ వాతావరణంలో జరుపుకుంటామని ఆయన వెల్లడిస్తూ....

(వాయిస్ 37 సెకన్లు)

అలాగే పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో విశ్రాంత ఉపాధ్యాయులు కూడా మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టీవీల్లో తిలకించారు.

============================

పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్న ఆంధ్రప్రదేశ్ లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అమెరికాలోని ఈక్వేనెక్స్ డేటా సెంటర్ ప్రతినిధులను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. శాంఫ్రాన్సిస్కోలో ఈక్వేనెక్స్ డేటా సెంటర్ గ్లోబల్ ఎండి కౌశిక్ జోషి, సీనియర్ స్ట్రాటజిక్ ఇంజనీర్ రాబర్ట్ ఎలెణ్ తో ఈ రోజు మంత్రి సమావేశమయ్యారు. ఆ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా తమ సేవలను వివరించారు. ఎలక్ట్రానిక్స్ పాలసిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే పలు రాయితీలు ప్రకటించిందని, రాష్ట్రంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తే పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

============================

నిరుపేద రోగుల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 11 మంది లబ్దిదారులకు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 3 లక్షల 20 వేల రూపాయల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

============================

విజయవాడ నగరంలో "దీపావళి విత్ మై భారత్" కార్యక్రమాలను రేపటి నుండి 30వ తేదీ వరకూ నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా నెహ్రూ యువ కేంద్రం అధికారి సుంకర రాము ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా రేపు కానురు కొత్త రైతు బజారు వద్ద, 29న పటమట రైతు బజార్ వద్ద స్వచ్చత కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 30వ తేదీన మహాత్మా గాంధీ హోల్ సేల్ మార్కెట్ వద్ధ, గొల్లపూడి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు స్థానిక యువత, స్వచ్ఛంద సంస్థలు హాజరు కావాలని ఆయన కోరారు.

============================

బాపట్ల జిల్లా, పర్చూరు నియెజకవర్గంలోని మోటుపల్లి, పల్లెపాలెం, పెద్ద గంజాం తదితర సముద్ర తీర ప్రాంతాలలో కేంద్ర బృందం సభ్యులు ఈ రోజు పర్యటించారు. కేంద్ర వాడరేవుల, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఓడల తయారీ క్లస్టర్ల ఏర్పాటు సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు స్థానిక అధికారులతో కలిసి కేంద్ర బృందం ఈ ప్రాంతాలలో పర్యటించింది. కేంద్ర బృంద సభ్యులైన సుబ్బారావు మోటుపల్లి వద్ద 7 కిలోమీటర్ల మేర సముద్రంలో ప్రయాణించి సముద్రపు లోతు, వాతావరణ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు.

============================

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం సందర్భంగా ఈనెల 31వ తేదిన స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులు మినహా ఇతరులకు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించి ఈనెల 30వ తేదీన తిరుమలలో సిఫార్సు లేఖలు స్వీకరించబడవని.. ఈ విషయాన్ని భక్తులు గమనించి, సహకరించాలని టీటీడీ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

============================
============================